# Virtual Interaction between the Minister of State for External Affairs and the Vice President & Minister of State of Republic of Palau

June 28, 2021

## భారత విదేశీ వ్యహరాల శాఖ సహాయ మంత్రి మరియు రిపబ్లిక్ ఆఫ్ పలౌ ఉపాధ్యక్షుడు & విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మధ్య వర్చువల్ చర్చలు

జూన్ 28, 2021

భారత విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్, రిపబ్లిక్ ఆఫ్ పలౌ ఉపాధ్యక్షుడు మరియు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి గౌరవనీయ జె. ఉడుచ్ సెంగేబౌ సీనియర్‌తో నేడు వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు.

ఇరు దేశాల మధ్య నెలకొన్న ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని అలాగే ఫోరమ్ ఫర్ ఇండో పసిఫిక్ ఐలాండ్ కోపరేషన్ (ఎఫ్ఐపీఐసీ) ద్వారా జరుగుతున్న దానితో సహా ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి భాగస్వామ్యాన్ని మంత్రులు సమీక్షించారు.

వాతావారణ మార్పుల విషయంలో చేపట్టాల్సిన చర్యలు అలాగే పునరుత్పాదక ఇంధనం, బ్లూ ఎకానమీ మరియు సముద్ర సంబంధిత అంశాల్లో ఏకాభిప్రాయ ప్రపంచ దేశాల సుస్థిర నిర్వహణ, సామర్థ్య నిర్మాణం, కోవిడ్-19 మహమ్మారి నుండి ఆరోగ్య సంరక్షణ మరియు ఆర్థిక రంగాల రికవరీని బలోపేతం చేసుకోవడంలో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడానికి గల మార్గాలను మంత్రులు చర్చించారు.

సురక్షితమైన, సుస్థిరమైన మరియు సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం భారత్ మరియు పలౌ మధ్య చర్చలను మరింత విస్తృతం చేసుకోవడం అలాగే పెంపొందించుకోవడానికి ప్రయత్నాలను కొనసాగించేందుకు వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**

**జూన్ 28, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.